# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమా? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిఖ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిఖ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిఖ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిఖ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిఖ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఖ్రుబశ్రీశీ ఖీతీవఱతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు

# ఎవరెంత చెడగొట్టాలని చూసినా..!



ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా! విజ్ఞులైన, జనాల పట్ల పట్టింపున్న కేసీఆర్ లాంటి పాలకులు మిషన్ కాకతీయ లాంటి పథకం ద్వారా తిరిగి వాటికి జీవం పోసి, కాళేశ్వరం వంటి వాటితో అమరత్వం కల్పించి, సామాజిక శాశ్వత సంపదగా స్థిరపరుస్తారు.అంతేకానీ, రేవంత్ సర్కార్‌లా సాంకేతిక లోపాలనో, ఒకటో రెండో నిర్మాణానంతర ప్రమాదాలనో అడ్డం పెట్టుకొని ప్రజల వారసత్వ వనరులను, నిర్మాణాలను శిథిలమయ్యేలా కుట్రలు చేయరు. రేవంత్ సర్కార్ ఎంచుకున్న విధ్వంసక విధానమే స్వల్పకాలంలో హాస్యాస్పద సర్కార్‌గా నవ్వులపాలైపోవడానికి కారణమైంది. చరిత్రలో చాలా ప్రభుత్వాలు పాలనలో విఫలమవుతుంటాయి కానీ, కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం ఫెయిల్యూర్ గానే కాక, జనం దృష్టిలో జోకర్ గవర్నమెంట్‌గా ముద్రపడిపోయింది. సుదీర్ఘకాలం అమానవీయ ధోరణితో ఏలిన సర్కార్‌లు, తెలంగాణలో అమలుచేసిన విధ్వంసక నమూనా వల్ల ఎంత నెత్తురు పారిందో, ఎన్ని వేలమంది విలువైన జీవితాలను కోల్పోయారో నాయకులు మరిచిపోయినా ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కొన్నిసార్లు జనాభిప్రాయంలో తొట్రుపాటు దొర్లొచ్చు కానీ బేరీజు వేసుకున్న తర్వాత స్థిరమైన అభిప్రాయానికే వస్తారు. దానివల్లనే మొన్న బూర్గుల భవన్ ముందు హుస్నాబాద్ నుంచి వచ్చిన లక్ష్మీ నారాయణ 'చేతబడి చేసినట్టు చెరువులు పాడుపడ్డ నాడు పడిన కష్టాలు కాంగ్రెస్ సర్కారొల్లకేం ఎరుక? కేసీఆర్ రాకుంటే తెలంగాణ వల్లకాడయ్యేపోయేది' అని మా అందరితో గట్టిగా అరుస్తూ పంచుకున్నాడు. ఆ మాటకొస్తే వానకాలం పంట పనులు ప్రారంభమైన సందర్భంగా పొలాల్లో, అవసరాల్లో కలుస్తున్న గ్రామాలు కేసీఆర్ పేరు తీయకుండా ఒళ్లు వంచడమే లేదు. అదే సమయంలో హీరో గురించి చర్చిస్తున్న సందర్భంలో విలన్ వికృతాలు కూడా మాటల్లో దొర్లినట్టు రేవంత్ ప్రభుత్వ పనితనంపై కూడా ముచ్చటించుకుంటున్నారు. ఎక్కడ గుమిగూడినా గుడ్డి సర్కార్‌ను దునుమాడుతూనే ఉన్నారు. ఇటీవల సర్కార్ సన్నబియ్యం కోసం క్యూలో నిలబడిన రైతులు మూకుమ్మడిగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎలా దుమ్మెత్తి పోస్తున్నారో వాళ్ల మధ్యలో ఉండి వినొచ్చిన హాలియా మండల వాసి సైదులు మొన్న ఒక మిత్రుడి పెళ్లిలో వివరిస్తుంటే ఆశ్చర్యం కలిగింది. ఈ హస్తం ప్రభుత్వం ఏ తాయిలాలు పంచినా, విరిగిన ప్రజల మనసులను తిరిగి గెలుచుకోలేదన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎవరికైనా సులభంగానే అర్థమైపోతున్నది. రాష్ట్ర రైతుల అవసరాలను పట్టించుకోకపోగా, కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతుండటం కూడా తెలంగాణ పల్లెల్లో ప్రభుత్వంపై వికారాన్ని పెంచుతున్నది. పైగా తుమ్మల వంటి అహంకార, పొంగులేటి వంటి అక్రమార్జిత మంత్రులు కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలపై నిత్యం నోరు పారేసుకోవడం వల్ల కూడా ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్‌పై వెగటు పెరగటానికి కారణం అవుతున్నాయి. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. దేశంలో ఇందిరాగాంధీ, అద్వానీ, పీవీ, కరుణానిధి, ఎన్టీఆర్ అంతెందుకు మోదీ, అమిత్ షా ఇలా అనేకమంది నేతలు వివాదాస్పద తీవ్ర ఆరోపణలపై కమిషన్‌ల విచారణకు హాజరయ్యారు. బహుశా తొలిసారి బహుళ ప్రజా ప్రయోజన భారీ చారిత్రక పథకం అమలుపరిచి కేసీఆర్ కమిషన్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ షా కమిషన్ నుంచి రంజిత్ సింగ్ సర్కారియా కమిషన్ వరకు సాగిన విచారణలు లక్ష్యాలు ప్రత్యేకమైనవి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఘోష్ కమిషన్ విచారణే సామాజిక, సామూహిక ప్రయోజనానికి, నేరాన్ని ఆపాదించే దిశగా నడుస్తున్నది. ఘోష్ కమిషన్ ఘోస్ట్ గవర్నమెంట్ కనుసన్నల్లోనే ఒకవేళ తుది నివేదిక రూపొందిస్తే, భవిష్యత్ సర్కార్‌లకు ఫ్యాక్షన్ సంస్కారాన్ని అందించిన అన్యాయ ప్రక్రియగా అపఖ్యాతి మూటగట్టుకుంటుంది. ఘోష్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరైన బుధవారం సాయంత్రమే ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెళ్లగక్కిన అక్కసును పరిశీలిస్తే, సర్కార్ విషాచరణ ఎవరికైనా అసహ్యం కలిగించకమానదు. ఈ తతంగాలెన్ని నడిచినా, తెలంగాణ తలరాతను మార్చిన నిర్మాతగా కేసీఆర్ చరిత్రను ఇంకా బలంగా చర్చలో ఉంచగలవే గానీ పలుచన చెయ్యజాలవు.

ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే,

'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా!

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆదున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతన్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసింద్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు

భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం. ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ




విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు. డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

## కూటమి ప్రభుత్వం అడుగుజాడలలో నడవడమే నా కార్తవ్యమని నూతన రాష్ట్ర ఎస్టీ కమిటీ సభ్యుడు కిల్లో సాయిరాం




అక్షర విజేత అరకులోయ: అరకులోయ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని కూటమీ ప్రభుత్వం గుర్తిస్తుందని నూతన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం అన్నారు సోమవారం ఆయన పత్రిక మిత్రులతో ఆయన నివాసం వద్ద మాట్లాడారు. నాకు ఊహ తెలిసిన నుంచి టిడిపి పార్టీ కార్యకర్తగా ఎండపల్లి వలస గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు చేయడం జరిగిందని, నన్ను కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు నన్ను, నా సేవలు గుర్తించి ఇటువంటి విలువైన పదవి ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించి నందుకు శిరశువంచి నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వెనుక బడిన గిరిజన కొటియా కులానికి చెందిన నాకు ఇటువంటి పదవి ఇచ్చినందుకు పార్టీ కోసం శ్రమిస్తానని, ఎన్నడూ వెనకడుగు వేయనని పార్టీయే ధ్యేయంగా శ్రమిస్తానని, పార్టీకి మచ్చ రాకుండా కూటమి నాయకుల అడుగుజాడల్లో నడుస్తానని ఆయన తెలిపారు ఆయనతో పాటు సీనియర్ నాయకులు కిల్లో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): నియోజకవర్గ ప్రజలకు గాయత్రీ దేవి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మ దయతో అభివృద్ధి పనులు కొనసాగాలని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. వీకర్స్ కాలనీ లోని గాయత్రీ దేవి అమ్మవారి ఆలయంలో నిర్వ42వచే 42వ దసరా మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఎమ్మెల్యే సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే దసరా ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాళ్ల రవికుమార్, గోక నారాయణరావు, వాలి సత్యనారాయణ, బుద్దాల రాజు, ఆరేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) తీవ్రమైన అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడే పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో లబ్ధిదారులకు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్య పరిస్థితులకు లోనైనప్పుడు వారికి వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహకారం అందిస్తోంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ పేదవాడు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 25 లక్షల రూపాయలతో ఆరోగ్య భీమాను రూపొందించారు అన్నారు. పెంటపాడు మండలం బి కొండేపాడుకు చెందిన అరుగు సత్యవతికి 23, 920 రూపాయలు, కే పెంటపాడు కు చెందిన వీరా బత్తుల వెంకట మహాలక్ష్మికి 37,378 రూపాయలు, తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లికి చెందిన నందమూరి సాయి లక్ష్మికి 1,62,000 పంపిణీ చేశారు.

## వరదల్లో కొట్టుకుపోయిన చెన్నమ్మ వరలక్ష్మి కుటుంబాల ను పరామర్శించిన తెలుగుదేశంపార్టీ నాయకులు

అక్షర విజేత జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండలం పూచికపాడు గ్రామానికి చెందిన పాలడుగుల



చెన్నమ్మ,పచ్చిశాల వరలక్ష్మి మరి కొంతమందితో కలిసి చెన్నాపురం కూలి పనులకు శనివారం వెళ్లారు వారు తిరిగి వస్తుండగా ఇద్దరు మహిళలు ప్రమాదానికి గురయ్యాడు అందులో ఒకరి మృతదేహం లభించగా ఇంకొక మృతదేహాన్ని ఎన్ డి ఆర్ ఎఫ్ టీం తో గాలిస్తున్నారు నేడు వారి స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యంగా ఉండాలని చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ %ఴ% పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం,ఎంపీటీసీ నాలి శ్రీను, వెలగల అజయ్, ఉండవల్లి కిరణ్, సుకవల్లి రాజేష్, గారపాటి శ్రీను, సోయం శేఖర్, వీరంకి పాపారావు, పోలుమోలు శివాజీ, గుడెల్లి లక్ష్మీనారాయణ, జాస్తి సత్తిబాబు,వెంకటేష్,సీనియర్ నాయకులు బసవయ్య గార్లు తదితరులు పాల్గొన్నారు

## పేదల ఆరోగ్యానికి భరోసాగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**సీ ఏం ఆర్ ఎఫ్ చెక్ ల పంపిణీ.**



అక్షర విజేత జీలుగుమిల్లి : పోలవరం నియోజకవర్గంలోని బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-%గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం గురించి పెద్దగా శ్రద్ధ చూపలేదు. అనేక పేద కుటుంబాలు చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం పేదల గుండె చప్పుడుగా అడుగులు వేస్తోంది. పేదల ఆరోగ్యం, సంక్షేమం మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది" అని తెలిపారు.నియోజకవర్గంలోని 23 మంది లబ్ధిదారులకుమొత్తం రూ.19 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు.ప్రతి లబ్ధిదారు కుటుంబం వైద్య చికిత్సకు నేరుగా ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం ఈ నిధులు అందజేస్తోందని వివరించారు. "ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తుంది. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తాము. ఎవరూ అనారోగ్యంతో ఇబ్బందులు పడకుండా చూడటమే మా లక్ష్యం" అని హామీ ఇచ్చారు.అదేవిధంగా, ప్రజలు ఎమ్మెల్యేను కలుసుకుని తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## పశువుల విషయంలో జాగ్రత్తలు తీసుకోండి

**పశు వైద్యాధికారి సునీల్ కుమార్ సునీల్ కుమార్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) : పశువుల పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరుగొలను పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ ఉన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను లోని పశు వైద్యశాలలో ఏర్పాటుచేసిన రైతులు సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ల సలహా మేరకు వయసుతో సంబంధం లేకుండా పశువులకు పాముల మందు వెయ్యాలని కోరారు. నత్త ఉంటే జలగ ఉంటాదని నా జలగ పసువులోని కాలేయం వద్దకు వెళ్లి లివర్ను పాడు చేస్తుందని తెలిపారు ఆ సమయంలో వైద్యం చేసిన ఫలితం దక్కదని అన్నారు. ఆరు నెలలకు ఒకసారి పాములు ముందు వెయ్యాలని డాక్టర్ కోరారు. పాముల మందు పెద్ద పశువులకు వేయడం కష్టంగా ఉంటుందని బిళ్ళల రూపంలో ఇస్తే మేతలో పెట్టి వేయడానికి అవకాశం ఉంటుందని రైతులు కోరడంతో డాక్టర్ అనిల్ కుమార్ స్పందిస్తూ టాబ్లెట్లను ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దూడ పుట్టిన 15 రోజులకు పాముల మందు వెయ్యాలని తెలిపారు. పశువులు ఎదకు వచ్చిన వెంటనే ఎదో ఇంజక్షన్లు చేయరాదని ఒకేసారి రెండు పర్యాయాలు చేయడం కరెక్ట్ కాదని తెలిపారు. కొత్తగా పచ్చగడ్డి వేసిన రైతులు 60 నుంచి 70 రోజులు తర్వాత కోయాలని రెండో పర్యాయం 45 రోజుల తర్వాత కోయాలని తెలిపారు. వెల్లుల్లి కుంకుడుకాయ కలిపిన మిశ్రమాన్ని గోమరులు పట్టిన పశువులకు రాస్తే వాటి నిర్మూలించి వచ్చని తెలిపారు పశువులు పెట్టే దానాలు దానాలు దానాలు ఉప్పు వేయాలని తెలిపారు రాజకీయ నాయకులు సిఫారసులు మేరకు సబ్సిడీపై పచ్చగడ్డి వేయించాలని ఇంతవరకు ఆ సొమ్ములు రాలేదని రైతులు సమావేశం దృష్టికి తెచ్చారు జున్ను పాలు పూర్తిగా తీసివేయడం సరైన విధానం కాదన్నారు. రైతులు తమ పశువుల విషయంలో సలహాలు సూచనల కోసం ఆస్పత్రి నుండి సందర్శించాలని డాక్టర్ల సలహా మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సునీల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్పర్సన్ ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ గ్రామంలోని రైతులు పాల్గొన్నారు. అనంతరం విర్ బాక్, డాక్టర్ వెట్ ఫార్మా కంపెనీలు రైతులకు కాల్షియం సిరప్ మినరల్ మిక్సర్ లివర్ టానిక్ ను పంపిణీ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): తీవ్రమైన అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడే పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో లబ్ధిదారులకు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్య పరిస్థితులకు లోనైనప్పుడు వారికి వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహకారం అందిస్తోంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ పేదవాడు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 25 లక్షల రూపాయలతో ఆరోగ్య భీమాను రూపొందించారు అన్నారు. పెంటపాడు మండలం బి కొండేపాడుకు చెందిన అరుగు సత్యవతికి 23, 920 రూపాయలు, కే పెంటపాడు కు చెందిన వీరా బత్తుల వెంకట మహాలక్ష్మికి 37,378 రూపాయలు, తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లికి చెందిన నందమూరి సాయి లక్ష్మికి 1,62,000 పంపిణీ చేశారు.

## గాలికుంటు వ్యాధి నుండి పశువులను కాపాడుకోవాలి

**పశు వైద్యాధికారి సతీష్ కుమార్**



అక్షర విజేత మెంటాడ: మండలంలోని జి టి పేట మరియు మీసాల పేట గ్రామాలలో సోమవారం గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోయే ప్రమాదం ఉందని పైగా ఈ వ్యాధి అంటువ్యాధిని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ వ్యాధి సోకేముందు జ్వరం ఎక్కువగా రావడం, నోటిలో పుళ్ళు రావడం, కాళ్ల డెక్కల మీద పుళ్ళు రావడం జరుగుతుందని నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోయే ప్రమాదం ఉందని ఇలాంటి లక్షణాలు కనబడిన



తక్షణమే పశువులకు టీకాల వేయించుకోవాలని రైతులను కోరారు. గాలికుంటు వ్యాధిపై వాళ్లు పోస్టర్లను ప్రదర్శించారు ఈ కార్యక్రమానికి ఏ హెచ్ ఏ లు, గ్రామ పెద్దలు, రైతులు హాజరైనారు.

## తక్షణమే అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేసి పేదల సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి



అక్షర విజేత మెంటాడ : జిల్లా వ్యాప్తంగా దళితులు, గిరిజనులు ఇతర పేదలు తరతరాలుగా ప్రభుత్వ భూములు, బంజరు భూములు, కొండ పోరంబోక భూములు ఇతర భూములను సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తూ ఉన్నారు. మరి కొంతమంది భూములు లేక వ్యవసాయ పనులు లేక ఇతర ప్రాంతాలకు వలస పోవడం జరుగుతుంది. కొంతమంది సాగు చేస్తున్న భూములకు పట్టాలు లేక అన్నదాత సుఖీభవ, బ్యాంకు రుణాలు, వ్యవసాయ నష్టపరిహారాలు, ప్రభుత్వం ద్వారా భూమి అభివృద్ధి పనులు ఇతర రాయితీలు పొందలేకపోతున్నారు తక్షణమే పట్టాల పొందాలన్నా అసైన్డ్ కమిటీ లేదు. అసైన్డ్ కమిటీ లేకపోయిననూ పట్టాలిస్తామని అధికారులు చెబుతున్నారు అది మాత్రం ఆచరణకు నోచుకోలేదు. స్థానికంగా సిపార్సులు చేసిన ఆమోదానికి నోచుకోలేదు గతంలో అసైన్డ్ కమిటీల ద్వారా ఈ పనులు జరిగేవి అందుకు అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేస్తే పేదలకు చాలా అవసరమని మండలంలో సుమారు 1000 మంది పేదలకు సర్వే చేసి గుర్తించడం జరిగిందని అలాగే అన్యాక్రాంతమైన భూములు వెలుగులోకి వస్తాయని అసైన్డ్ కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరుతూ సోమవారం మండల అధ్యక్షులు రెడ్డి సన్యాసనాయుడుకు జిల్లా కౌల రైతు సంఘ అధ్యక్షుడు రాకోటి రాములు ఆధ్వర్యంలో దళిత గిరిజన సంఘాలు వినతి పత్రాన్ని అందజేశాయి. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘ జిల్లా కన్వీనర్ టి సోములు, వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి ఎం ఏ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న జరుగు ఆటో, టాటా మ్యాజిక్

**జిల్లా బంద్ ను జయప్రదం చేయండి.**



అక్షర విజేత మెంటాడ: మండలంలో పోరాం , మేడపల్లి మానాపురం సంత తోట ఆటో స్టాండ్ వద్ద సిఐటియు, ఏఐఎఫ్టియు న్యూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో, టాటా మ్యాజిక్ జిల్లా బంద్ ను సెప్టెంబర్ 17న జయప్రదం చేయాలని, ఆరోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బందు చేసి విజయనగరం ఉదయం 10 గంటలకు కోట దగ్గర నుండి ర్యాలీ ప్రారంభమై మయూరి జంక్షన్ వద్ద ముగింపు సభ లో జిల్లాలో ఉన్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది . మన జిల్లాలో 15 వేల మంది ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. ఇది మంచిదే కానీ ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలన్నీ దీని వలన రోడ్డును పడ్డాయి. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు జీవో నెంబర్ 21 30ని తీసుకువచ్చారు. దీనివల్ల కార్మికులందరూ నష్టపోతారు .మేము అధికారంలోకి వస్తే దీనిని రద్దు చేస్తామని చెప్పారు. కానీ దీనిని రద్దు చేయలేదు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 30ని వెంటనే రద్దు చేయాలని,ఇ - చలానాలు రద్దు చేయాలని, ఆర్టీవో, అధికారులు వేధింపులు ఆపాలని, ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ ను రద్దు చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని మరియు వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో, టాటా మ్యాజిక్ క్యాబ్ డ్రైవర్లకు ప్రత్యామ్నాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి లక్ష్మి, ఆటో యూనియన్ అధ్యక్షులు ఏ అప్పలరాజు, కే సింహాచలం, కే ఈశ్వరరావు, టి శంకర్రావు, ఏ ఆదినారాయణ, ఐ లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు .

## గంజాయి రవాణా పై పెందుర్తి పోలీసుల నిరంతర నిఘా



అక్షర విజేత. పెందుర్తి: పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పెందుర్తి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు, సోమవారం డాగ్ స్క్వాడ్ సహాయంతో, పెందుర్తి సబ్ ఇన్స్పెక్టర్ భాస్కరరావు స్టేషన్ సిబ్బంది తొ కలిసి పెందుర్తి రైల్వే స్టేషన్, పెందుర్తి జంక్షన్, సరిపెల్లి జంక్షన్ వద్ద, ఏజెన్సీ ప్రాంతాల నుండి విశాఖపట్నం సిటీ వైపు వస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు,అలాగే, గంజాయి రవాణాను సమర్థవంతంగా నియంత్రించేందుకు, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతర నిఘాను కొనసాగిస్తున్నారు,ఈ నెలలో చేపట్టిన ప్రత్యేక చర్యలలో భాగంగా, ముగ్గురు వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తుండగా, వారి వద్ద నుండి సుమారు ?50,000 విలువైన రెండు కేజీల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు,మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు, ప్రజల భద్రతను కాపాడేందుకు, పోలీస్ శాఖ చేపడుతున్న ఈ ప్రయత్నాలను ప్రజలందరూ అభినందిస్తున్నారు,నిందితులను గుర్తించి, గంజాయి వంటి నిషేధిత పదార్థాల రవాణాను అరికట్టేందుకు పెందుర్తి పోలీస్ స్టేషన్ నిరంతరం కృషి చేస్తోందని స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.వి.సతీష్ కుమార్ తెలిపారు, ప్రజల సహకారం మరియు అప్రమత్తతే సమాజ భద్రతకు కీలకం. గంజాయి రవాణా వంటి నేరాలపై సమాచారం ఉంటే, వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్తో సంప్రదించాలని ప్రజలను కోరారు.

## ఘనంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం...



అక్షర విజేత మంగళగిరి...! : మంగళగిరి లిటిల్ విలేజ్ లో తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి( టిఎంసీ) లైసెన్సుడ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ అలిమ్ భాషా హాజరయ్యారు. తొలుత ఇంజనీర్ల పితామహులు స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కమిషనర్ అలిమ్ భాషా, అసోసియేషన్ నాయకులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు అసోసియేషన్ కన్వీనర్ నిరంజన్ గుప్తా అధ్యక్షత వహించారు. సభను ఉద్దేశించి కమిషనర్ అలిమ్ భాషా మాట్లాడారు. మౌలిక సదుపాయాలు కల్పన జరిగిన చోట మనుషుల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, అది ఇంజనీర్ల వలనే జరుగుతుందని, అందుకనే నేడు మోక్షగుండం విశ్వేశ్వరయ్యని తలచుకుంటున్నామన్నారు. నగరపాలక సంస్థ రాబోయే 10 సంవత్సరాల్లో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కృషితో మోడల్ కార్పొరేషన్ గా తయారవుతుందన్నారు. ఎన్నో ఆధునికమైన నిర్మాణాలు జరుగుతాయని, ఇంజనీర్లు వాటికి సన్నద్ధమవుతున్నామా లేదా అని పరిశీలించుకోవాలన్నారు. నగర్ పాలక సంస్థ విస్తరణలో ఇంజనీర్ల సహకారం కూడా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏంటీఏంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ కే అశోక్ కుమార్, ఏసీపీ లు అజయ్ కుమార్, రవికుమార్, టీపీఓ రమేష్ బాబు, టీపీఎస్ సుస్మిత, సర్వేయర్ రఘుపతి, అసోసియేషన్ ప్రతినిధులు అశోక్ కుమార్, సీహెచ్వీ నారాయణ, పెండెం శ్రీహర్ష, సుమతి, హనుమాన్, వలి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మేగా కంటి వైద్య శిబిరం

అక్షర విజేత పెందుర్తి::శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఉచిత మెగా కంటి వైద్య శిబిరం అనందపురం బిజెపి మండల ఉపాధ్యక్షుడు అడ్డూరి సురేష్ సౌజన్యంతో ఓ ఎస్ జి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని అడ్డూరి సురేష్ తెలిపారు,బుధవారం జరగబోయే ఈ మెగా వైద్య శిబిరం ఆనందపురం మండలం,దుక్క వాని పాలెం శ్రీ దుర్గా దేవి ఆలయం దగ్గర ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు, ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడునని, శుక్లము ఆపరేషన్ కు ఎంపికైన నిరుపేదలకు డాక్టర్ గారి సలహా మేరకు కెట్రాక్టు శస్త్ర చికిత్స ఉచితంగా చేయబడినని తెలిపారు, కంటిమీద కండ మెళ్ళకన్ను సరి చేయుట మరియు కంటి శుక్లాలు ఉన్న పెద్దలకు పిల్లలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడునని నిర్వాహకులు తెలిపారు,ఈ శిబిరంలో కంటి ఆపరేషన్ కు ఎంపికైన వారికి అదే రోజున లేదా తపతపాలుగా ఆపరేషన్ కొరకు శంకర ఫౌండేషన్ కంటి హాస్పిటల్ కు బస్సులో తీసుకొని వెళ్లడం జరుగుతుందని తిరిగి క్యాంపు స్థలం వద్దకు చేర్చబడునని తెలిపారు,శిబిరానికి వచ్చే మగవారు తప్పనిసరిగా గడ్డం గీసుకుని రావాలని, అలాగే ఈ శిబిరం నందు ఆరోగ్య భద్రత, ఏపీ ఈపీడీసీఎల్, ఈ సిహెచ్ఎస్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచిత కంటి తనకి చేయబడునని ఉద్యోగులు వారి మెడికల్ హెల్త్ కార్డు తప్పక తీసుకురావాలని, ఈ అవకాశమును పరిసర గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవలసిందిగా అడ్డూరి సురేష్ కోరారు.

## భారతీయ ధర్మ పరిషత్ చైతన్య పాదయాత్రకు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ను శ్రీ యజ్ఞ వకల్య రాజా శ్రమం ట్రస్ట్ ఆహ్వానం....



అక్షర విజేత కోటనందూరు: ఐఅనకాపల్లి జిల్లా పాయకరావుపేట్లో భారతీయ ధర్మ పరిషత్ చైతన్య పాదయాత్రకు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని శ్రీ యజ్ఞ వలక్య రాజా శ్రమం ట్రస్ట్ ఆహ్వానం పలికింది. ఈనెల 17వ తేదీన పాయకరావుపేట పాండురంగ దేవస్థానం నుంచి వై.జంక్షన్ వరకు భారతీయ ధర్మ పరిషత్ చైతన్య పాదయాత్ర, అనంతరం సనాతన ధర్మసభ ఏర్పాటు చేసారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరు కావాల్సిందిగా పరిషత్ యనమలను ఆహ్వానించింది. ఇందుకు సంబందించిన ఆహ్వాన పత్రికను అఖిలాంధ్ర సాధు పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ చరణానంద భారతీ స్వామీ, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ రత్న భరత్ ప్రభృతులు యనమలకు అందజేసారు.

## ఉచిత కుట్టు (టైలరింగ్) శిక్షణ కార్యక్రమం ముగింపు.....





అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు ప్రజా పరిషత్ ఆవరణలో గల వెలుగు కార్యాలయం నందు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమము (టైలరింగ్) ముగింపు కార్యక్రమము సోమవారం జరిగినది. సుమారుగా మూడు నెలలు ఉచితంగా ఉచిత కుట్టు శిక్షణా పొందిన మహిళలకు ఉచితంగా ప్రభుత్వం వారు కుట్టు మిషన్లు అందజేస్తారు. సర్టిఫికెట్లు త్వరలో అందజేస్తారు. ఈ ముగింపు కార్యక్రమంనకు ముఖ్యఅతిథిలుగా మండల ఎంపీడీవో పి వెంకటనారాయణ మరియు కోటను అందరు ఎస్ఐ రామకృష్ణ విచ్చేసి ఉన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ అధికంగా అభివృద్ధి చెందాలని అన్ని రంగాలలో ముందడుగు వేయాలని, సైబర్ నేరాల గురించి తెలుసుకోవాలని అన్నారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉందని, స్థానిక సంస్థల లో 50 శాతం రిజర్వేషన్ పొందుతున్నారని తెలిపారు,. కుటుంబంలో మహిళ పాత్ర చాలా పెద్దదని తల్లిగా చెల్లిగా అక్కగా భార్యగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తున్నారని తెలిపారు చచ్చిన పొందిన వారందరూ ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు.

## ఆర్ ఏ వి ఎఫ్ పోరాటానికి స్పందించి నా అధికారులు

బాలికల హాస్టల్ ఏర్పాటు చేయడానికి విచారణకు వచ్చిన అధికారులు



అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయంలో బాలికల ప్రీమెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని అందుకు స్పందించిన అధికార యంత్రాంగం బాలికల హాస్టల్ ఏర్పాటుకు ఆదోని అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు ను మంత్రాలయానికి విచారణ నిమిత్తం పంపించడం జరిగిందని అందులో భాగంగానే పాత హై స్కూల్ భవనాన్ని విద్యార్థి సంఘం నాయకులతో కలిసి పరిశీలించి విద్యార్థుల సంఖ్య గ్రామాల సంఖ్య తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించి త్వరలో హాస్టల్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ ఏ వి ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా కృష్ణ నాయకులు వీరేష్ మంత్రాలయం బాలుర హాస్టల్ వార్డెన్ అజీమ్ ఎమ్మిగనూరు హాస్టల్ వార్డెన్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

## స్థానిక ఎన్నికలలో నూరు శాతము ఫలితాలు సాధనకు సీనియర్ నేతలతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించిన యనమల..



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం టిడిపి తేటగుంట కార్యాలయంలో స్థానిక ఎన్నికల్లో నూరు శాతం ఫలితాలు సాధనకు సీనియర్ నేతలతో వరిస సమీక్ష సమావేశాలు యనమల నిర్వహించారు. ప్రజా అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు వేగవంతం చేయండి, స్థానిక ఎన్నికల్లో వార్ వన్ సైడ్ ఉండాలి నూరుశాతం ఫలితాల సాధనకు కలిసికట్టుగా పని చేయండి, కలిసొచ్చేవారిని తెలుగు దేశం పార్టీలోకి ఆహ్వానించి గెలుపు గుర్రాలు అందిపుచ్చు కోవాలని మాజీ ఆర్థిక మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంగ్రామానికి తెలుగు దేశం పార్టీ సన్నద్ధమవుతుంది. ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సుపరిపాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో తుని నియోజకవర్గం ప్రగతి పునాదులు పటిష్ట పర్చుకుంటోంది. ప్రజా అవసరాలు తీర్చడంలో మేటనిపించుకుంటున్న తెలుగు దేశం శ్రేణులను స్థానిక ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్న టీడీపీ నాయకత్వం నూరు శాతం ఫలితాల సాధనకు టార్గెట్ పెట్టింది ఈనేపథ్యంలో మాజీ ఆర్థిక మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు గెలుపు గుర్రాలపై కసరత్తు చేపట్టారు. ఇందులో భాగంగా పార్టీ యంత్రాంగాన్ని స్థానిక ఎన్నిక సంగ్రామానికి సన్నద్ధం చేస్తున్న యనమల సీనియర్ నేతలతో వరస సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇవాళ తుని అర్బన్ నాయకులతో సమావేశమైన ఆయన పట్టణాభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. ప్రజా అవసరాను గుర్తించి తదనుగుణంగా ప్రణాళికలు రచయించిన ఎమ్మెల్యే యనమల దివ్య నిధులు దండిగా మంజూరు చేయించారని సంబందిత పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వంపై ఉందన్నారు. ఇక ప్రాంతాల వారీగా పార్టీ పనితీరును బేరీజు వేసిన యనమల మున్సిపల్ ఎన్నికల్లో జయకేతనం ఎగుర వేయాలని,గెలుపు గుర్రాలను అందిపుచ్చుకునేందుకు సమిష్టి గా కృషి చేయాలని తుని పట్టణ



నాయకత్వాన్ని కోరారు. కలిసోచ్చేవారిని కలుపుకుని వెళ్ళాలని సూచించిన యనమల నూరు శాతం ఫలితాలు సాధించాల్సిందేనని గీతోపదేశం చేసారు. అధికారంలో ఉన్నామన్న అలసత్వం చూపితే అది ప్రతిపక్షానికి చోటిచ్చినట్టు అవుతుందని పేర్కొన్న యనమల రాజకీయ స్వప్రయోజనాలకు కులాల మధ్య చిచ్చు పెట్టే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వవిజయాలు ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించిన ఆయన ఇదే సమయంలో విపక్షం బురద జల్లే ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు. అదేవిధంగా కోటనందూరు టీడీపీ మండల నాయకత్వానికి కూడ యనమల ఇవే సూచనలు చేశారు. టౌన్ సమీక్షా సమావేశంలో మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సూరంపూడి చంద్రశేఖర్, సీనియర్ నేత మోతుకూరి వెంకటేష్,గవర కార్పోరేషన్ డైరెక్టర్ మల్ల గణేష్,వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుక్కడపు బాలాజీ,గాంధీ సత్రం చైర్మన్ కుండల పెదబాబు, నార్ల రత్నాజీ, దంతులూరి శ్రీనివాసరాజు,లంక సునీల్,బోడపాటి అప్పారావు, షేక్ బాబ్జీ , పూడి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు. కోటనందూరు మండల సమీక్షా సమావేశంలో గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్,పోతల సూరిబాబు,పెంటకోట భాస్కర సత్యనారాయణ, దంతులూరి చిరంజీవి రాజు,పెనుమచ్చ నాగేశ్వరరావు గొర్లి అచ్చియ్య నాయుడు,సామినీడి కృష్ణార్జునుడు, బంటుపల్లి వెంకటేశ్వర రావు, షేక్ నవాబు జానీ, అంకంరెడ్డి బుల్లిబాబు,బోడపాటి సత్యనారాయణ, జోగి బాబు, పృథ్వీ ,సుర్ల సావిత్రి పడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్ వాసుల నోటీసులకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

సానుకూలంగా స్పందించిన బద్వేల్ ఆర్డీవో శాశ్వతమైన పరిష్కారం చేస్తామంటూ హామీ

భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న పేద ప్రజల పైన వైసీపీ నాయకులు కక్ష సాధింపు చేయడం తగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర





అక్షరవిజేత,బద్వేల్ /నెల్లూరు బ్యూరో: : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న పేద ప్రజల సమస్యల పైన స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి భగత్ సింగ్ నగర్ కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందని గత 11 సంవత్సరాలుగా పేద ప్రజలు ఎందుకు పనికిరాని అటువంటి స్థలాన్ని పునరావాస్యంగా ఏర్పాటు చేసుకొని నేడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పక్క గృహాలు నిర్మించుకొని కూలినాలు చేసుకొని జీవిస్తా ఉంటే నేడు రెవెన్యూ అధికారులు నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని కొంతమంది వైసీపీ నాయకులు దాన్ని కాజేయాలనేటువంటి ఉద్దేశంతో కోర్టులో ఉన్నారంటూ కోర్టును ఆశ్రయించడం తమకు తగదని పేద ప్రజల పైన ఎందుకంత వైసీపీ నాయకులకు పగ ఉందో అర్థం కాలేదని ఆ నాయకుల ఇల్లులు కూడా చెరువు పోరంపోకులోనే నిర్మించుకున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా ఇలాంటి కార్యక్రమాలు వైసిపి నాయకులు మానుకోవాలని ప్రజల సమస్యల పట్ల పేద జనాలకు మేలు చేకూర్చే విధంగా ఆలోచించాలి తప్ప పేద ప్రజలను ఇబ్బంది పెట్టి వారి నోరు కొట్టాలని చూస్తే కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని ఎంతటి ఉద్యమానికైనా వెనకాడమని ఆయన అన్నారు. 11 సంవత్సరాలుగా కాపురం ఉంటున్న భగత్ సింగ్ నగర్ వాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని అలాంటి చర్యలు రెవెన్యూ అధికారులు చేపట్టాలని కాదు కూడదు అంటే మాత్రం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ బద్వేల్ పట్టణ కార్యదర్శి. పి బాలు పట్టణ సహాయ కార్యదర్శులు నల్లి పోగు నాగేశం పొంగూరు నాగరాజు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ గూడూరు పెంచలయ్య విజయమ్మ జి ఎల్ నరసింహ నాగేష్ శాఖా కార్యదర్శులు నాగ సుబ్బయ్య రమణయ్య సుబ్బారెడ్డి వెంకటయ్య నాయకులు సంజీవ్ ఏసన్న వెంకటేశు మరియు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆచరణలో మంత్రి ఆదేశాలు.....

రంగంలో దిగిన మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ......

సాంఘిక సంక్షేమ శాఖ, కెజిబివి, మోడల్ స్కూల్ హాస్టల్ల ను తనిఖీ చేసిన తహసిల్దార్..... అనిల్ కుమార్ యాదవ్ :






అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో: మర్రిపాడు మండల పరిధిలోని పలు సంక్షేమ వసతి గృహాలను సోమవారం స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ యంఈఓ ధనలక్ష్మి,ఎ.ఎస్.ఓ రాంకిశోర్, ఆర్ డబ్యూఎస్ ఎఈ తో కలిసి ఆకస్మిక తనిఖీ చెసారు. ఈనెల 13న ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విష జ్వరాలు ప్రబలిన విషయమై జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో రంగం లోకి దిగిన తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ యంఈఓ ధనలక్ష్మి తో కలిసి మండల పరిధిలోని స్థానిక ఎస్సీ బాలుర మరియు బాలికల వసతిగృహాలు,కేజీబీవీ, మోడల్ స్కూల్లోని వసతి గృహాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వసతి గృహాల్లోని సమస్యలు, చేపట్టా ల్సిన పనులు, కావాల్సిన సామగ్రి తదితర వివరాలను తెలుసుకొన్నారు. వసతి గృహాల పర్యవేక్షణ సక్రమంగా ఉందా? లేదా, మెనూ ప్రకారం వడ్డన జరుగుతుందా ప్రశ్నిస్తున్నారు .తనిఖీల్లో భాగంగా మూడు కీలక అంశాలపై దృష్టి సారిస్తున్నారు. భోజనం నాణ్యత, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలుతో పాటు ఆహార పదార్థాలనిల్వలు, వంట గది పరిశుభ్రత, వంట సిబ్బంది పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అంతేకాక అవినీతిని అరికట్టేందుకు రేషన్ స్టాకు రిజస్టర్లతో పోల్చిచూస్తున్నారు. విద్యార్థులు నివసించే గదులు, పడకలు,మరుగుదొడ్లు, స్నానాల గదుల పారిశుద్ధ్యంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, భద్రతాఏర్పాట్లు వంటి మౌలిక వసతులు సరిగా ఉన్నాయా, లేదా అని పరిశీలించి విద్యార్థుల హాజరును సైతం తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. తనిఖీల్లో హాజరునమోదు, వసతిగృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను సరిపోలుస్తున్నారు.వాటి నివేదికలను ఉన్న తాధికారు లకు పంపుతామని తెలిపారు. తనిఖీ నిర్వాహంచిన ప్రతి చోట నీటిని శాంపిల్ తీసుకొని పరీక్షల నిమిత్తం పంపుతున్నట్లు ఆర్ డబ్యూఎస్ ఎఈ తెలియజేసారు.మర్రిపాడు ఎస్సీ బాలురు మరియు బాలికల హాస్టల్ పరిస్థితులు పర్యవేక్షించిన తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ అసంతృప్తి ని వ్యక్తం చేశారు. బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి విధులలో నిర్లక్ష్య ధోరణి అభద్రతా స్వభావంపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్,ఎ. ఎస్. ఓ రాంకిశోర్, యంఈఓ ధనలక్ష్మి,ఆర్ డబ్యూఎస్ ఎఈ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భారత్, అమెరికా వాణిజ్యచర్చలు




వాషింగ్టన్: భారత్‌పై అమెరికా 50 శాతం టారిఫ్‌ల భారం మోపడంతో వాటిని తగ్గించుకునేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరంచేసింది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో అమెరికా అత్యున్నతస్థాయి ప్రతినిధి బృందంతో వాణిజ్య చర్చలు జరపనుంది. ఈ వివరాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వాణిజ్య సలహాదారు పీటర్ నవరో సోమవారం వెల్లడించారు. భారతీయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడంతో అమెరికాకు భారతీయ సరకుల ఎగుమతులు ఆగస్టులో తొమ్మిది నెలల కనిష్టానికి పడిపోయిన తరుణంలో ఈ కీలక వాణిజ్య చర్చలు మొదలుకానుండటం గమనార్హం. భారత్, అమెరికా వాణిజ్యచర్చల అంశాన్ని సీఎన్‌బీసీ ఇంటర్వ్యూలో నవరో వెల్లడించారు. భేటీ కచ్చితంగా జరగనుందని భారత్ తరఫున చర్చల్లో మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న దేశ వాణిజ్యమంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ సైతం చెప్పారు. అమెరికా మధ్య, దక్షిణాసియా వ్యవహారాల వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ సైతం ఈ చర్చల్లో పాల్గొననున్నారు. " భారత్ ఎప్పటికైనా అమెరికాతో వాణిజ్య చర్చలపై తుది నిర్ణయం తీసుకోక తప్పదు. లేదంటే వాణిజ్యం అనేది సవ్యంగా సాగదు. టారిఫ్‌ల విషయంలో భారత్ మహారాజు వంటిదే. మా సరకులపై అత్యధిక సుంకాలు మోపుతుంది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు వరకు రష్యా నుంచి భారత్ కొనుగోలుచేసిన ముడి చమురు పరిమాణం చాలా అత్యల్పం. కొన్ని చుక్కల ఆయిల్ మాత్రమే కొన్నదేమో. ఇప్పుడేమో భారీఎత్తున కొనగోలుచేస్తూ భారత్ లాభాలను కొల్లగొడుతోంది. రష్యా ఆయిల్ రిఫైనరీ సంస్థలు సైతం భారత్‌కు చమురు అమ్మేసి లాభాల పంట పండిస్తున్నారు. ఈ లాభాలతో ఉక్రెయిన్ యుద్ధాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. ఉక్రెయిన్‌కు సాయపడేందుకు అమెరికా పెద్ద ఎత్తున సొంత ఖజానా కరెన్సీని ఖర్చుచేస్తోంది. అలా అమెరికన్లు పన్నుల రూపంలో అమెరికా ప్రభుత్వానికి చెల్లించిన మొత్తాలన్నీ ఉక్రెయిన్ యుద్ధం కోసం వృథా అవుతున్నాయి" అని భారత్‌ను పరోక్షంగా నవరో విమర్శించారు.

# పీనట్ బటర్.. ఇది చేసే మ్యాజిక్ గురించి తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



పీనట్ బటర్ కేవలం రుచికరమైన ఆహారమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాల గని కూడా. ఇందులో ప్రోటీన్, ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తిని పెంచడానికి.. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మంచి నిద్రకు, గుండె ఆరోగ్యానికి చాలా సహాయపడతాయి. పీనట్ బటర్ కేవలం రుచిగానే కాదు.. ఆరోగ్యకరమైన పోషకాల గని. ఇందులో ప్రోటీన్, శరీరానికి కావాల్సిన మంచి కొవ్వులు, చాలా విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ శరీరానికి శక్తినిచ్చి రోజువారీ అవసరాలకు సహాయపడతాయి. అందుకే పీనట్ బటర్ ను ఒక మంచి ఆహారంగా చూస్తారు.

**గుండె ఆరోగ్యం**

ఈ బటర్ లో ఉండే సహజ కొవ్వులు గుండెకు చాలా మేలు చేస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి, తద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలంగా చేసి చాలా వ్యాధుల నుండి కాపాడతాయి.

**బరువు నియంత్రణ**

పీనట్ బటర్ లో పేగులు బాగా పనిచేయడానికి కావాల్సిన ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను సరిగా నడిపిస్తుంది. అజీర్తి, గ్యాస్, మలబద్ధకం లాంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని పోషకాలు.. ముఖ్యంగా ఫైబర్, ప్రోటీన్, మంచి కొవ్వులు, రక్తంలో చక్కెర స్థాయిని అదుపు చేస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు దీన్ని తింటే ఆకలిని అదుపు చేసుకోవచ్చు. అనవసరంగా తినకుండా చూసుకోవచ్చు.

**మంచి నిద్ర**

రాత్రి నిద్రపోయే ముందు ఒక చెంచా పీనట్ బటర్ తింటే మన శరీరానికి కావాల్సిన ప్రశాంతత, నిద్రకు సహాయపడే పోషకాలు అందుతాయి. ఇది నిద్ర నాణ్యతను పెంచుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే ట్రిప్టోఫాన్ అనే పదార్థం మెదడులో సెరోటోనిన్ స్థాయిని పెంచుతుంది. ఇది నిద్ర పట్టేలా చేస్తుంది. ఇంకా పీనట్ బటర్‌లో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల వ్యవస్థ సరిగా పనిచేయడానికి చాలా అవసరం. మంచి నిద్ర పట్టడానికి.. అలాగే ఉదయం తేలికగా లేవడానికి ఈ మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. పీనట్ బటర్‌ను తరచూ తింటే పెద్ద పేగులో క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో ఉండే అర్జినిన్ అనే అమైనో ఆమ్లం గుండె జబ్బుల నుండి రక్షణ ఇవ్వడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బాగా పనిచేయించే ఫైబర్ ఈ బటర్‌లో చాలా ఉండడం వల్ల ఇది ఒక మంచి ఆరోగ్యకరమైన ఆహారంగా గుర్తింపు పొందింది.

# ట్రంప్ పెనాల్టీ హెచ్చరికలతో రష్యా నుంచి చమురు దిగుమతి ఆగిందంటూ వార్తలు.. స్పష్టతనిచ్చిన ప్రభుత్వ వర్గాలు



ట్రంప్ పెనాల్టీ హెచ్చరికలతో రష్యా నుంచి చమురు దిగుమతి ఆగిందంటూ వార్తలు.. స్పష్టతనిచ్చిన ప్రభుత్వ వర్గాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలతో రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయడం లేదంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఆ వార్తలను తోసిపుచ్చాయి. భారత చమురు శుద్ధి సంస్థలు రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు శనివారం స్పష్టం చేశాయి. ఇంధన దిగుమతులు మార్కెట్ డైనమిక్స్, జాతీయ ప్రయోజనాల దృష్టా జరుగుతున్నాయని పునరుద్ఘాటించాయి. భారత చమురు సంస్థలు రష్యన్ దిగుమతులను నిలిపివేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశాయి. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమదేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ పెద్ద మొత్తంలో చౌక ధరకు చమురు కొనుగోలుచేస్తోంది. దీనిపై పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. మాస్కోతో వ్యాపారం చేస్తోందన్న కారణం చూపుతూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ .. భారత్‌పై పెనాల్టీలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను దేశీయ సంస్థలు నిలిపివేశాయంటూ వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వంటి భారత్‌కు చెందిన ప్రభుత్వ చమురు శుద్ధి సంస్థలు గత వారం రోజులుగా మాస్కో నుంచి చమురు దిగుమతులను నిలిపివేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలపై అధ్యక్షుడు ట్రంప్‌కూడా స్పందించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని ట్రంప్‌అన్నారు. అయితే దీనిపై సమగ్రమైన వివరాలు తెలియదన్నారు. ఇక ముందు రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా దిగుమతి చేసుకోదన్న వార్తలు వినిపించాయని, దాంట్లో ఎంత వాస్తవం ఉందో తనకు తెలియదని, ఒకవేళ అదే నిజమైతే అది మంచి నిర్ణయమని, దీనిపై పునరాలోచన చేస్తామని ట్రంప్ అన్నారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి వివిధ దేశాలపై ట్రంప్ సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ప్రకారం ఇండియాపై 25 శాతం పన్ను పడనున్నది. అయితే రష్యా నుంచి సైనిక వస్తువులు, ఇంధనాన్ని కొనుగోలు చేస్తే భారత్‌పై పెనాల్టీ వేస్తామని ట్రంప్ అన్నారు. కానీ ఎంత పెనాల్టీ కట్టాలన్న దానిపై ఆయన ఏమీ క్లారిటీ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలోనే చమురు దిగుమతి ఆగిందంటూ వస్తున్న వార్తలపై ప్రభుత్వ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి.

# వ్యాక్స్ చేసిన ఆపిల్ తింటున్నారేమో.. చెక్ చేసుకోండిలా!



నేటి కాలంలో నకిలీ పండ్లు, కూరగాయల అమ్మకాలు పెరిగాయి. ఎక్కువగా మైనపు పూతతో వేసిన నకిలీ ఆపిల్స్ విచ్చలవిడిగా మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ఆరోగ్యం కోసమని ఈ ఆపిల్స్ తింటే రివర్స్ అయ్యే ఛాన్సే ఎక్కువ. ఈ చిట్కాల సహాయంతో నకిలీ ఆపిల్స్ గుర్తించి జాగ్రత్త పడండి.

రోజుకో ఆపిల్ తింటే డాక్టర్ అవసరమే రాదని నానుడి. ప్రస్తుత పరిస్థితులు ఈ అర్థాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. మార్కెట్లో వివిధ రకాల నోరూరించే ఆపిల్స్ అందుబాటులో ఉన్నప్పటికీ.. చాలా వరకూ నకిలీవే అంటే నమ్మలేరు. ఆపిల్ ను మెరిసేలా చేయడానికి చాలా మంది దుకాణదారులు దానిపై మైనం పూస్తారు. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. అందుకే ఆపిల్ కొనడానికి ముందు అది నకిలీదా కాదా అని తెలుసుకోవడం ముఖ్యం.

**వ్యాక్స్ చేసిన ఆపిల్ ఆరోగ్యానికి ప్రమాదకరం**

మైనంతో కూడిన ఆపిల్స్ తినడం వల్ల అనేక రకాల హాని జరిగే ప్రమాదం ఉంది. చాలా సార్లు ప్రమాదకరమైన రసాయనాలు కలిగిన మైనాన్ని ఆపిల్స్ పై ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. దీని వినియోగం కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలను కలిగిస్తుంది.

## వ్యాక్స్ యాపిల్స్‌ను ఎలా గుర్తించాలి?

**వేడి నీటితో శుభ్రం చేసుకోండి**

మార్కెట్ నుండి ఆపిల్ కొనుగోలు చేసిన తర్వాత వాటిని గోరువెచ్చని నీటితో శుభ్రం చేయండి. వేడి చేసిన నీటిలో ఆపిల్స్ వేసి కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి. ఆపిల్ ఉపరితలంపై ఏదైనా జిడ్డు లేదా మైనపు లాంటి పొర రావడం ప్రారంభిస్తే అది వ్యాక్స్ చేసినదని అర్థం చేసుకోండి.

**కత్తితో స్క్రాప్ చేయండి**

మార్కెట్ నుంచి ఆపిల్ కొన్న తర్వాత దానిని కత్తితో తేలికగా గీకడం ద్వారా దాన్ని తనిఖీ చేయవచ్చు. దాని నుండి ఏదైనా తెల్లటి పొర రాలిపోతే అది మైనపుతో పూత పూసినదని అర్థం.

**మెరిసే ఆపిల్స్ కొనకండి**

ఆపిల్ కొనేటపుడు ఎల్లప్పుడూ దాని మెరుపును చూడండి. ఆపిల్ చాలా మెరుస్తూ ఉంటే కచ్చితంగా దానిపై రసాయన రంగు వేసి ఉంటుంది. కొన్నిసార్లు తెల్లటి మైనం కారణంగా ఆపిల్ మెరుపు పెరుగుతుంది. నిజానికి సహజ ఆపిల్ మెరుపు తేలికపాటి రంగులో ఉంటుంది.

**వాసన ద్వారా నకిలీ పండ్లను గుర్తించండి**

సహజ ఆపిల్‌లు తీపి వాసనను కలిగి ఉంటాయి. కానీ రసాయన పండ్లలో ఆ వాసన ఉండదు. అలాగని అసహ్యకరమైన వాసనా రాదు.

# పచ్చి అరటికాయ తింటున్నారా..? అయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



పచ్చి అరటికాయ..దాదాపు అందరికీ తెలిసిందే.. కూరగాయల కోసం మార్కెట్‌కి వెళ్లినప్పుడు తప్పనిసరిగా అరటికాయను చూసే ఉంటారు.. ఎందుకంటే.. పచ్చి అరటికాయను కూరగా, ఫ్రైగా చేసుకుని తింటారు. చాలా మంది దీనిని ఇష్టంగా తింటారు. ఆకుపచ్చ రంగులో ఉండే అరటికాయను తినటం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం...

పచ్చి అరటికాయలో పిండి పదార్థం ఎక్కువగా ఉంటుంది. దీని తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి అరటికాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

1 / 5

పచ్చి అరటికాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఫలితంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు..పచ్చి అరటికాయలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.





2 / 5

పచ్చి అరటికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.

మధుమేహం ఉన్నవారికి కూడా పచ్చి అరటికాయ మంచిదని నిపుణులు చెబుతున్నారు. పచ్చి అరటికాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

3 / 5

పచ్చి అరటికాయను వివిధ రకాలుగా తీసుకోవచ్చు. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పచ్చి అరటిపండ్లలో ఉండే విటమిన్ సి చర్మానికి మేలు చేస్తుంది. ఇది చర్మంపై ముడతలు, మొటిమలు, మచ్చలను నివారిస్తుంది. చర్మాన్ని యవ్వనంగా ఉంచటంలో కూడా





పచ్చి అరటి కాయ తోడ్పడుతుంది.

4 / 5

ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ కొందరు మాత్రం పచ్చి అరటికాయ తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటికాయలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలు ఉన్నవారికి హానికరంగా ఉంటుంది. అలాగే, అలర్జీలు ఉన్నవారు కూడా. కొంతమందికి అరటికాయకు అలెర్జీ ఉండవచ్చు. అలాంటి వారు పచ్చి అరటికాయను తినకూడదు.

# ప్రకృతికి పెన్నిధి పులులు.. ఒకసారి తింటే 30 గంటలు నిద్రపోయే ఈ జీవుల గురించి మీకు తెలుసా..



అడవిలో ఉండే క్రూర జంతువులలో పులి ఒకటి. మన దేశానికి మాత్రమే కాదు బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు పులి. ఈ అందమైన సాటిలేని బలం కలిగిన ఈ పులి అనేక జెండాలు, కోట్లు, ఆయుధాల పైనా, క్రీడా జట్లకు చిహ్నాలుగానూ కనిపిస్తుంది. ప్రకృతి పెన్నిధి పులి జనాభా తగ్గడం ఆందోళన కలిగిస్తుండడంతో పులుల సంరక్షణ కోసం అవగాహన కలిగిస్తూనే ఉన్నారు. అయితే పులలకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. అవి మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. పులులు భూమిపై అత్యంత అందమైన, శక్తివంతమైన జీవులలో ఒకటి. అయితే వీటి ఉనికి ప్రమాదంలో ఉంది. పులులు గుంపులుగా జీవించడానికి ఇష్టపడవు. ఒంటరిగా జీవిస్తాయి. ఈ కారణంగా పులుల స్వభావం, మర్మమైనదిగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ప్రకృతి పెన్నిధిగా భావించే పులుల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా తగ్గుతుంది. దీంతో ఆందోళన చెందిన ప్రభుత్వాలు, ప్రకృతి ప్రేమికులు పులుల గురించి అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నారు. పులుల సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తున్నారు. అయితే పులుల గురించి ఇప్పటి వరకూ తెలియని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. పులి చారలు ప్రత్యేకమైనవి పులి చారలు మనిషి వేలిముద్రల మాదిరిగానే భిన్నంగా ఉంటాయి. అవును పులి శరీరంపై ఉండే చారలు అన్నిటికి ఒకేలా ఉంటాయని భావిస్తున్నార.. అయితే అది తప్పు. మనిషి వెలి ముద్రలు ఎలా ఒకలా ఉండవో.. పులుల శరీరంపై ఉండే చారలు ఒక పులికి మరొక పులికి పోలి ఉండవు. భిన్నమైన చారలు కలిగి ఉంటాయి. వీటి సహాయంతో పులులను గుర్తిస్తారు. ఈ చారలు వాటి గుర్తింపు మాత్రమే కాదు.. అడవిలో దాక్కోవడానికి కూడా సహాయపడతాయి. ప్రపంచంలోని పులులలో సగానికి పైగా భారతదేశంలోనే.. ప్రపంచంలోనే అత్యధికంగా పులులు భారతదేశంలోనే ఉన్నాయి. జాతీయ పులుల సంరక్షణ సంస్థ ప్రకారం.. భారతదేశంలో 2022 నాటికి 3,682 పులులు ఉన్నట్లు అంచనా తమ చెవులతో సంభాషించుకునే పులులు పులులకు చాలా సున్నితమైన చెవులు ఉంటాయి. అవి శబ్దాలను వినడమే కాదు చెవుల ద్వారా సంభాషించగలవు. పులులు తమ పిల్లలతో సంభాషించడానికి తమ చెవుల వెనుక ఉన్న తెల్లని మచ్చలను ఉపయోగిస్తాయి. అవి తమ చెవుల ద్వారా కూడా ప్రమాదాన్ని సూచిస్తాయి. ఏదైనా ప్రమాదాన్ని పసిగట్టినట్లయితే.. వెంటనే పులి తన చెవులను చదును చేసి పిల్లలకు సంజ్ఞ చేస్తుంది. వారానికి ఒక్క పూట భోజనం.. పులులు ఒకేసారి 18-20 కిలోల మాంసం తినగలవు. వీటికి కడుపు నిండే విధంగా భారీ ఆహారం దొరికితే.. అవి మళ్ళీ ఒక వారం పాటు వేటాడవు. ఇది వాటి శరీరం సహజ అనుకూలతలో భాగం. పులి కడుపు నిండా తింటే.. దాదాపు 30 గంటల పాటు ఏకదాటిగా నిద్రపోతుంది వివిధ రకాల శబ్దాలు చేస్తుంది పులులు గర్జించడమే కాదు.. వివిధ రకాల శబ్దాలు చేస్తాయి. అవి గుర్రుమంటాయి, బుసలు కొడతాయి. మియావ్ అని కూడా అంటాయి. అవి ఈ శబ్దాలను కమ్యూనికేషన్, సంభోగం, తాము ఉండే భూభాగాన్ని గుర్తించడానికి ఉపయోగిస్తాయి. పులి ఒక అంతరించిపోతున్న జాతి గత 100 సంవత్సరాలలో పులుల జనాభా 97% తగ్గింది. అక్రమ వేట, అటవీ నిర్మూలన, మానవ-జంతు సంఘర్షణ పులులు అంతరించిపోవడానికి ప్రధాన కారణాలు. ప్రతి వారం స్మగ్లర్ల నుంచి రెండు పులులు స్వాధీనం సగటున ప్రతి వారం రెండు పులులను స్మగ్లర్ల నుంచి రక్షిస్తున్నారు. పులుల శరీర భాగాల అక్రమ రవాణా ఆసియాలో ఒక పెద్ద బ్లాక్ మార్కెట్. అనేక దేశాలల్లో పులుల శరీర భాగాలను సాంప్రదాయ ఔషధాలలో ఉపయోగిస్తారు. 2 మిలియన్ సంవత్సరాలపైగా జీవిస్తున్న పులులు పులులు భూమిపై దాదాపు 2 మిలియన్ సంవత్సరాలుగా నివసిస్తున్నాయి. ఈ జాతి చాలా పురాతనమైనది. ఇది అనేక వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల నుంచి బయటపడింది. అయితే ఇప్పుడు మానవ కార్యకలాపాల కారణంగా పులుల జాతి ప్రమాదంలో ఉంది. మానవుల కారణంగా వీటి జనాభా దాదాపు 97% తగ్గింది. అడవిలో కంటే బందిఖానాలో ఎక్కువ పులులు ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం జంతుప్రదర్శనశాలలలో, ప్రైవేట్ యజమానుల వద్ద బందిఖానాలో ఉన్న పులులు అడవిలో నివసించే పులుల సంఖ్య కంటే ఎక్కువగా ఉన్నాయి. అమెరికాలోనే దాదాపు 5,000 పులులను బందిఖానాలో ఉంచి పెంచుతున్నారు. అయితే అడవిలో నివసించే పులుల సంఖ్య కేవలం 3,900 మాత్రమే. అయితే పులులు అమెరికాకు చెందినవి కావు.

# చెడిన స్నేహం..



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు భారతప్రధాని నరేంద్రమోదీని మించిన స్నేహితుడు, ఆత్మీయుడు ఈ భూప్రపంచంమీద ఇంకెవ్వరూ లేరనీ, ఉండబోరనీ బీజేపీ నాయకులే కాదు, దేశప్రజల్లో అత్యధికులు కూడా ఎంతోకాలంగా నమ్ముతున్నారు. భౌగోళిక సరిహద్దులు, వాణిజ్యబంధాలు, ఆయుధలావాదేవీలను దాటిన మోదీట్రంప్ ఆలింగనాల స్థాయి స్నేహం వల్ల దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరిందనీ, భారత్ ఖండాంతరఖ్యాతికి ఈ సాన్నిహిత్యం పునాదిగా ఉపకరించిందన్న విశ్లేషణలనూ జనం విశ్వసించారు. హౌడీ మోడీ, అబ్‌కీ బార్ ట్రంప్ సర్కార్ అంటూ చరిత్రలో కనీవినీ ఎరుగనిరీతిలో వీరిద్దరూ పరస్పరం ఎన్నికల్లో సహకరించుకున్నారు. మిత్రుడి మనసు అంతగా ఎరిగిన మోదీ ఇప్పుడు ఆయనతో ఎందుకు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారో అర్థంకావడం లేదు. భారతదేశాన్ని దారికి తేవడానికీ, అన్ని అడ్డుగోడలూ కూలిన ఇక్కడి మార్కెట్లోకి అమెరికన్ ఉత్పత్తులను కుమ్మరించడానికీ ట్రంప్ పట్టుదలగా ప్రయత్నిస్తున్నారన్నది వాస్తవం. అన్ని దేశాలతోనూ సుంకాల యుద్ధం చేస్తున్న ట్రంప్ ఒత్తిడి వ్యూహాలనూ అర్థంచేసుకోవచ్చు. భారతదేశంతో వాణిజ్య వ్యవహారంలో కాఠిన్యం ఉండవచ్చును గానీ, మోదీ విషయంలో మాత్రం కాస్తంత ప్రేమ, కాసిన్ని మినహాయింపులూ ఉంటాయనుకోవడం భ్రమ అని ఇప్పుడు తేలిపోయింది. వీళ్ళిద్దరికీ ఎక్కడో చెడిందన్న అనుమానాలూ మొదలైనాయి. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ కోల్పోయిన మోదీని, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘనంగా గెలిచివచ్చిన గర్వంతోనే ట్రంప్ నిర్లక్ష్యం చేస్తున్నారని కొందరి అనుమానం. ట్రంప్‌తో మోదీ అతివేగంగా కాల్పుల విరమణ ఒప్పందం, అంటే, వాణిజ్య ఒప్పందం చేసుకుంటే కొంతమేరకు శాంతింపచేయవచ్చునని విశ్లేషకుల సలహా. భారీ సుంకాలతో భారత్‌ను బాధించేప్రయత్నం చేస్తున్న ట్రంప్ ఆ మేరకు సంతృప్తిపడితే దాడి తగ్గవచ్చును. కానీ, 'డెడ్ ఎకానమీ' వంటి వ్యాఖ్యలు భారత్ పైన కాక, మోదీ ఏలుబడిమీద దాడి అని ఆయనకు తెలియకపోదు. భారతఆర్థికవ్యవస్థ రేపోమాపో మూడోస్థానానికి చేరుకోబోతున్నదని ఉధృత ప్రచారం జరుగుతున్నప్పుడు ఈ వ్యాఖ్య ప్రభావం చిన్నదేమీ కాదు. మోదీ యుద్ధాలు చేస్తున్న పొరుగుదేశంతోనే ట్రంప్ చమురు వెలికితీత ఒప్పందాలవంటివి చేసుకోవడం ద్వారా ప్రపంచానికి ఏ సందేశం వెడుతుందో ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. అమెరికా అధ్యక్షుడితో అత్యంత సాన్నిహిత్యం ఉన్న ఒక అంతర్జాతీయస్థాయి నాయకుడుగా నరేంద్రమోదీకి ఉన్న ఖ్యాతిని ట్రంప్ తన వరుసచర్యలతో, వ్యాఖ్యలతో బలహీనపరుస్తున్నారు. భారత్%-%పాక్ యుద్ధం తానే ఆపానని ముప్పైసార్లు ప్రకటించి, మోదీని నిత్యం ఆత్మరక్షణలోకి నెట్టేశారు ఆయన. యుద్ధం ఆపమని తనకు ఎవరూ చెప్పలేదని నిండుసభలో మోదీ ప్రకటించిన వెనువెంటనే ట్రంప్ మళ్ళీ అదే ప్రకటన చేసి ఇంటాబయటా ఇరకాటంలో పడేశారు. ఇక, పాక్ సైనికాధికారి మునీర్‌కు ఘనస్వాగతం, కడుపునిండా భోజనం, మోదీతో సమం చేస్తున్న ఆ ప్రశంసల జల్లుల ప్రభావం కాదనలేనిది. ట్రంప్ ఇక ఏమాత్రం మోదీపక్షాన లేరని, ఆయన పూర్తిగా పాక్‌తో అంటకాగుతున్నారని తేలిపోవడం వల్ల వచ్చే నష్టమేమీ లేదు. ఏకైక అగ్రరాజ్యానికి ఏ దేశం దగ్గరదో వేగంగా స్పష్టత రావడం మంచిదే. కానీ, ట్రంప్‌ను పూర్తిగా నమ్మి, తనతోపాటు దేశాన్ని కూడా అటుగా మోహరించిన మోదీ ఇప్పుడు నాలుగురోడ్ల కూడలిలో వదిలేశారన్న విమర్శలు తప్పవు. పరాధీనతనుంచి స్వతంత్రతకు మళ్ళడం, కనీసం అలా కనిపించడం అంత సులభమేమీ కాదు. స్వార్థం, స్వలాభం తప్ప, రాజనీతిజ్ఞతలేని ట్రంప్ నమ్మదగ్గవ్యక్తి కాదన్నది సుస్పష్టం. అమెరికా అధ్యక్షుడిని గట్టిగా ఓ మాట అనలేని, వ్యాఖ్యలకు దీటుగా జవాబు ఇవ్వలేని, నిలదీయలేని స్థాయిలో మనం ఉన్నాం. యుద్ధం ఆపింది ఆయనేనని పొరుగుదేశం మాదిరిగా ఒప్పుకోలేక, ఆయన చెబుతున్నది పచ్చిఅబద్ధమని అనలేక, అంతవేగంగా ఎందుకు వెనక్కుతగ్గామో చెప్పలేక మన పాలకులు విపరీతంగా నలిగిపోవడం కనిపిస్తూనే ఉంది. ట్రంప్ అధికారంలోకి రాగానే వేలకోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకూ, భారీ చమురు దిగుమతులకు సంతకాలు చేసినా అమెరికా సంతృప్తిచెందడం లేదు. ఇప్పుడు మనకంటే ఓ తొమ్మిదిశాతం తక్కువ సుంకంతో తన పాక్‌ప్రేమను ట్రంప్ స్పష్టంచేశారు. నాయకుల అతిశయాలూ అహంకారాలూ దేశాల మధ్య సంబంధాలను, ద్వైపాక్షిక ప్రయోజనాలను ప్రమాదంలోకి నెట్టివేయడం సరికాదు.

విజేత



# మిరాయ్ రెండు రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా రూ.55.60 కోట్లకు పైగా గ్రాస్



మంచి కంటెంట్ తో వస్తే ఆడియెన్స్ ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తారని చాలాసార్లు నిరూపితమైంది. ఇక స్ట్రాంగ్ కంటెంట్ తో వచ్చిన తేజా సజ్జా మిరాయ్ తో బాక్సాఫీస్ దగ్గర దుమ్ము రేపుతున్నాడు. సెన్సేషనల్ కలెక్షన్స్‌తో ప్రతి చోటా మాస్ హంగామా చేస్తూ తెలుగు సినిమా వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది. ఈ సినిమా ఆదివారం, సోమవారం నాటికే లాభాల బాటలోకి చేరనుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. థియేటర్లలో ఫ్యామిలీస్, యూత్, సీనియర్స్ ఇలా అన్ని వయసుల ప్రేక్షకులు వస్తుండటమే కాకుండా, షోలు ఫుల్ హౌస్ అవుతున్నాయి. అడ్వెంచర్, మైథాలజీ, హిస్టరీ అంశాలతో చూపించిన విజువల్స్, స్టోరీటెల్లింగ్ అద్భుతమైన రెస్పాన్స్‌ని తెచ్చాయి. మిరాయ్ రెండు రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా రూ.55.60 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. మొదటి రోజు రూ.27.20 కోట్ల కలెక్షన్ సాధించిన ఈ సినిమా, రెండో రోజు మరింత పెరిగింది. ఇక ఆదివారం బుకింగ్స్ చూస్తుంటే, ఇది సినిమా కోసం బిగ్గెస్ట్ డే అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇలాంటి జోరు కొనసాగితే వచ్చే వారం లోపలే భారీ రికార్డులు బద్దలయ్యే అవకాశం కనిపిస్తోంది. ప్రత్యేకంగా నార్త్ అమెరికాలో సినిమా అద్భుతమైన ట్రెండ్ చూపిస్తోంది. కేవలం రెండు రోజుల్లోనే మిలియన్ డాలర్ క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మిరాయ్ అక్కడ 1.30 మిలియన్ కలెక్షన్ సాధించింది. అక్కడి వరకు చూస్తే ఇప్పటికే ప్రాఫిట్స్‌లోకి వెళ్ళింది. ఇంత చిన్న వయసులో ఉన్న హీరోకి ఇలాంటి ఫీట్ రావడం అరుదు. ఇది తేజా సజ్జా మార్కెట్ పాన్ ఇండియా స్థాయిలో ఎలా పెరుగుతుందో కూడా సూచిస్తోంది. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విజన్ మీద నమ్మకం ఉంచిన తేజ, ఎలాంటి రాజీ పడని ప్రొడక్షన్‌తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ రిస్క్ తీసుకోవడం ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద ఫలితమిచ్చింది. భారీ బడ్జెట్ కాకపోయినా, కంటెంట్‌పై నమ్మకం పెట్టుకుని తీసిన ఈ సినిమా లాంగ్ రన్‌లో మరింత లాభాలను రాబట్టనుంది. ట్రేడ్ వర్గాలు కూడా ఇది లాభాల బాటలో కేవలం స్టార్ట్ మాత్రమే అంటున్నాయి. మొత్తానికి, మిరాయ్ సినిమా మొదటి రెండు రోజుల్లోనే అందించిన రికార్డులు, కలెక్షన్లు, ట్రెండ్ కలిపి ఇది ఒక పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలబడబోతోందని చెబుతున్నాయి.



# అనుభవాలు విలువైనవి.. ఆ పాత్రలపై కీలక కామెంట్స్!

బాలీవుడ్ నటి విద్యాబాలన్..ఈ పేరు చెప్పగానే అందరికీ డర్టీ పిక్చర్, కహాని,షేర్నీ వంటి కొన్ని సినిమాలు కళ్ళ ముందు మెదులుతాయి. సినిమాల్లోకి హీరోయిన్ గా ఎవరైనా ఎంట్రీ ఇవ్వవచ్చు. కానీ ప్రజల మనసు గెలిచిన వాళ్ళే ఇండస్ట్రీలో ఎక్కువ కాలం నిలుస్తారు.అలాంటి వారిలో విద్యాబాలన్ కూడా ఒకరు. విద్యాబాలన్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి 20 ఏళ్లయినా కూడా ఇంకా చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా గడుపుతోంది.అయితే అలాంటి విద్యాబాలన్ సినిమాల్లోకి వచ్చాక ఎన్ని ఇబ్బందులు పడిందో.. ఎలాంటి కష్టాన్ని అనుభవించిందో.. 20 ఏళ్ల జర్నీలో ఆమె ఎదుర్కొన్న ఆటుపోట్లు ఏంటి ?అనేది ఆమె మాటల్లోనే తెలుసుకుందాం.. వారి మాటలు విని శరీరాన్ని కష్టపెట్టాను.. విద్యాబాలన్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి 20 ఏళ్లయిన నేపథ్యంలో కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను బయటపెట్టింది. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నేను నా 26 ఏళ్ల వయసులో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాను. అలా మొదటి సినిమా పరిణీత విడుదలయ్యాక.. నా కెరియర్ మొత్తం మారిపోయింది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలామంది నా బరువు తగ్గించుకోమని సలహాలు ఇచ్చారు. వాళ్ల కారణంగా నా శరీరాన్ని చాలా కష్టపెట్టాను కూడా. కానీ ఆ తర్వాత అసలు నిజం గ్రహించి ఎవరెన్ని విమర్శలు చేసినా.. ఎవరెన్ని చెప్పినా నేను నాలా ఉండాలని ఫిక్స్ అయ్యాను. ఆయన రాకతో జీవితం మొత్తం మారిపోయింది.. అలా సిద్ధార్థ్ కపూర్ నా జీవితంలోకి ఎంట్రీ ఇచ్చాక నా లైఫ్ మొత్తం చేంజ్ అయిపోయింది. ఎందుకంటే అప్పటినుండి నన్ను నేను ప్రేమించుకోవడం మొదలుపెట్టాను.మనల్ని మనం ప్రేమించుకుంటే ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోనవసరం లేదు. సినిమాల్లోకి రావాలంటే బ్యాగ్రౌండ్ ఉండాలి.ఐ

కానీ నేను ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే వచ్చాను. కేవలం నటన మీద ఉన్న ఇంట్రెస్ట్ తోనే ఇప్పటివరకు కొనసాగుతున్నాను. అలాగే లేడీ ఓరియంటెడ్ సినిమాలకు నన్ను కేరాఫ్ అడ్రస్ అంటే చాలా బాగా ఆస్వాదిస్తాను. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలా ఇబ్బందులు పడ్డాను. కానీ అన్నింటినీ ఓర్చుకొని ముందుకు అడుగులు వేసా. మా అమ్మ ప్రతిసారి నా ప్రవర్తన చూసి నువ్వు నీ వయసు కంటే ఎక్కువ మెచ్యూర్డ్ గా ఉన్నావని పొగుడుతుంది. కానీ నేను దేన్ని కూడా సీరియస్ గా తీసుకోను. మీరు మీలా ఉండండి.. పా మూవీలో అమితాబ్ బచ్చన్ కి తల్లిగా చేయమని డైరెక్టర్ చెప్పినప్పుడు కాస్త ఆలోచనలో పడ్డా. చాలామంది నా సన్నిహితులు నువ్వు తల్లి క్యారెక్టర్ చేస్తే నీ కెరీర్ ముగిసిపోతుందని హెచ్చరించారు.కానీ నేను మాత్రం నా మనసు చెప్పిందే విని ఆ సినిమాలో అమితాబ్ కి తల్లిగా నటించాను. నా ఈ 20 ఏళ్ల సినీ జర్నీలో కొత్తగా వచ్చే వారికి ఒకే ఒక్క సలహా ఇస్తాను.ఎవరైనా సరే మీలా మీరు ఉండండి. ఒకరు చెప్పారని మీ వ్యక్తిత్వాన్ని మార్చుకోకండి. ఒకవేళ మీ లైఫ్ లో ఏదైనా ఊహించనట్టు జరగకపోయినా కూడా దాన్ని స్వీకరించండి. ఎందుకంటే అది ఒక గుణపాఠంగా నేర్చుకోండి. మీలో ఉన్న బెస్ట్ ఏంటి? అనేది మీకు మాత్రమే తెలుసు" అంటూ విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. విద్యాబాలన్ సినిమాలు..

ఇక విద్యాబాలన్ మొదట సౌత్ సినిమాల ద్వారానే ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వాల్సింది. అలా మోహన్ లాల్ తో ప్రకటించిన 'చక్రం' మూవీలో హీరోయిన్ గా తీసుకొని ఆ తర్వాత అర్ధాంతరంగా తీసేసారు. ఇక మరో సినిమాలో కూడా అలాగే విద్యాబాలన్ ని పక్కన పెట్టడంతో చాలామంది ఆమెపై ఐరన్ లెగ్ అనే ముద్ర వేశారు. కానీ పరిణీత సినిమా విడుదలయ్యాక విద్యాబాలన్ ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ అయిపోయింది.

# బోల్డ్ స్టెప్ తీసుకోబోతున్న అమీర్ ఖాన్.. పే-పర్-వ్యూ పై అంత నమ్మకం ఏంటి సామీ!



బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ సినిమాల విషయంలో చాలా పర్ఫెక్ట్ గా ఉంటారు.ఇప్పటివరకు ఈయన ఖాతాలో ఉన్న రికార్డుని ఎవరూ చెరపలేకపోయారు కూడా. అలా 'దంగల్' మూవీతో రూ.2000 కోట్ల కలెక్షన్లను సాధించి బాక్సాఫీస్ ని షేక్ చేసిన అమీర్ ఖాన్.. తన సినిమాల విషయంలో అప్పుడప్పుడు తీసుకునే నిర్ణయాలు అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటాయి. అలా అమీర్ ఖాన్ ఈ ఏడాది నటించిన 'సితారే జమీన్ పర్ ' మూవీని థియేటర్లలో విడుదల చేశాక.. యూట్యూబ్లో విడుదల చేయాలనే ఒక షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు.అయితే చాలామంది హీరోల సినిమాలు థియేటర్లలో విడుదలయ్యాక ఓటీటీ ప్లాట్ఫామ్స్ లో విడుదలవుతాయి.కానీ సితారే జమీన్ పర్ మూవీని మాత్రం అమీర్ ఖాన్ ఓటీటీ ఫ్లాట్ ఫాం కి కాకుండా యూట్యూబ్లో విడుదల చేసి సక్సెస్ అయ్యారు.

ఇక సితారే జమీన్ పర్ మూవీకి కోట్లు ఇవ్వడానికి ఓటీటీ ప్లాట్ఫామ్స్ ముందుకి వచ్చినప్పటికీ ఆ పద్ధతిలో పోకుండా సరికొత్త నిర్ణయాన్ని తీసుకొని యూట్యూబ్ లో పే - పర్ - వ్యూ మోడల్ ని ఎంచుకున్నాడు. అయితే తాజా ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ పే-పర్- వ్యూ అనే ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. "నేను చేసిన సితారే జమీన్ పర్ మూవీని యూట్యూబ్లో చూడడం కోసం 100 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే ఒక యూజర్ ఈ సినిమాకి 100 రూపాయలు పెట్టి సినిమా చూడడం ప్రారంభిస్తే..

48 గంటల వరకు యూట్యూబ్లో ఈ సినిమా అందుబాటులో ఉంటుంది. 48 గంటలు ముగిశాక ఈ సినిమాని చూడాలంటే మళ్ళీ డబ్బులు చెల్లించాల్సిందే.. అయితే పే-పర్- వ్యూ మోడల్ అనేది ఇప్పుడు జనాల్లోకి ఎక్కువగా వెళ్లకపోయినప్పటికీ.. మెల్లిమెల్లిగా ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో కొనసాగుతుంది.. దీనివల్ల మనం ఎక్కువగా డబ్బులు ఆశించలేము.. అయితే పే-పర్-వ్యూ మోడల్ ని ఓ సినిమా కోసం ఎంచుకుంటే.. ఆ సినిమా ఉదాహరణకు % శ% మొత్తాన్ని వసూలు చేస్తే..

మనం 20%శ% వసూలు చేస్తున్నాం. ఇది ఒక మంచి విషయమే అయినప్పటికీ ఓటీటీ ప్లాట్ఫారం ద్వారా సంపాదించే సంప్రదాయ మార్గంతో పోల్చినట్లయితే మనం ఎక్కువ ఆదాయాన్ని సంపాదించలేము.. కానీ పే - పర్ - వ్యూ మోడల్ ద్వారా ఆదాయం ఎక్కువగా వస్తుంది.. కానీ ఈ మోడల్ ఓటిటి ప్లాట్ఫారంలో అందించినంత వేగంగా డబ్బును అందించలేదు..

పే-పర్-వ్యూ మోడల్ ద్వారా ఒక సినిమాని.. అందులో ఉండే కంటెంట్ అలాగే స్టార్ విలువను బట్టి యూట్యూబ్లో %శ% మొత్తానికి అమ్ముడు అవుతాయి. కానీ ఈ పే-పర్- వ్యూ మోడల్ లో ఒకేసారి ఎక్కువ డబ్బు రాదు. ఇది ఎక్కువ రోజులు పని చేసే నెమ్మది గల ప్రక్రియ..

అలాగే ఓటీటీ ఫ్లాట్ ఫాం ద్వారా వచ్చే ఒత్తిడి లాంటి పరిస్థితులకు లొంగిపోకుండా ఈ యూట్యూబ్ ద్వారా మనకంటూ ఒక ప్రత్యేకమైన స్పేస్ సంపాదించుకోవాలనేదే నా ఉద్దేశం. అందుకే నేను ఈ పే-పర్-వ్యూ మోడల్ ని ఎంచుకున్నాను" అంటూ అమీర్ ఖాన్ చెప్పుకొచ్చారు.. అయితే అమీర్ ఖాన్ ఈ పద్ధతిని ఎంచుకోవడానికి కారణం గతంలో ఆయన సినిమాల హక్కులను ఓటీటీకి అమ్మాక సినిమా విషయంలో పూర్తిగా స్వేచ్ఛ కోల్పోతాడు. అందుకోసమే ఇలా ఆదాయం అనేది ఎక్కువ రోజులకు వచ్చినా చాలు కానీ స్థిరమైన ఆదాయాన్ని సృష్టించాలి అనే ఉద్దేశంతో ఈ ఆలోచన తీసుకున్నట్టు తెలుస్తోంది.

# బెల్లంకొండ 'కిష్కింధపురి'.. ఫస్ట్ డే కన్నా ఎక్కువగా..

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లీడ్ రోల్ లో నటించిన కిష్కింధ పురి మూవీ రీసెంట్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. హారర్ జోనర్ లో రూపొందిన ఆ సినిమా, సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుని.. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తోంది. తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించిన కిష్కింధ పురి మూవీ.. రెండో రోజు దూకుడు పెంచింది. ఫస్ట్ డే కన్నా ఎక్కువ వసూళ్లను సొంతం చేసుకుంది. శనివారం అద్భుతమైన వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద అత్యుత్తమ రోజుగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా అనేక కేంద్రాల్లో సినిమా హౌస్ ఫుల్స్ ను నమోదు చేసింది. ఐ

అయితే ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్ బుక్ మై షోలో తొలి రోజుకు గాను 50 వేల టికెట్స్ అమ్ముడయ్యాయి. అదే శనివారం, 75 వేల టిక్కెట్లు అమ్ముడవ్వడం గమనార్హం. దీంతో సినిమాపై ప్రేక్షకులలో ఆసక్తి పెరుగుతోందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఈ రోజు ఆదివారం కావడంతో మరిన్ని వసూళ్లు రాబట్టనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో మూవీ బ్రేక్ ఈవెన్ కూడా సండే కంప్లీట్ అయిపోయేటట్లు కనిపిస్తోంది. నాన్- థియేట్రికల్ డీల్స్ బాగానే జరిగినట్లు టాక్ వినిపించింది. థియేట్రికల్ టార్గెట్ ఎక్కువేం కాదని ప్రచారం జరిగింది. ఇప్పుడు సినిమా బ్రేక్ ఈవెన్ ను పూర్తి చేసుకునేందుకు సిద్ధమైందని సమాచారం. లాభాలు కూడా సాలిడ్ గానే రానున్నాయని టాక్. అయితే బెల్లంకొండ మాస్ ఫుల్ యాక్షన్, ఆసక్తికరమైన కథాంశం, ఉన్నతమైన సాంకేతిక విలువలు ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షిస్తున్నాయని చెప్పాలి.

కిష్కింధ పురి విడుదలకు ముందు.. ఆ తర్వాత కూడా సాయి శ్రీనివాస్ పెట్టిన ఎఫర్ట్స్ కూడా ప్రేక్షకులను రప్పిస్తున్నాయని చెప్పవచ్చు. మూవీని తనదైన శైలిలో ప్రమోట్ చేస్తున్నారు. ఇక సినిమా విషయానికొస్తే..

చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించగా, షైన్ స్క్రీన్ పతాకం మీద సాహు గారపాటి గ్రాండ్ గా చిత్రాన్ని రూపొందించారు. సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించారు. చైతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందించారు. మరి కిష్కింధ పురి మూవీని మీరు చూశారా? మీకెలా అనిపించింది?




# టాలీవుడ్ ట్రిపుల్ ధమాకా.. ఎన్నాళ్లకెన్నాళ్లకు సక్సెస్ రేట్




సక్సెస్ రేట్ అంతకంతకూ పడిపోతున్న ఫిలిం ఇండస్ట్రీలో నెలకో నిఖార్సయిన హిట్ రావడం కూడా గగనం అయిపోయింది. సంవత్సరం మొత్తం సగటు తీస్తే సక్సెస్ రేట్ ఐదారు శాతం కూడా ఉండని పరిస్థితి కనిపిస్తోంది. వారం వారం సగటున రెండు మూడు సినిమాలు రిలీజవుతూనే ఉంటాయి. కానీ వాటిలో ఒక్కటీ విజయవంతం కాదు. ఆగస్టు నెలలో రెండంకెల సంఖ్యలో సినిమాలు రిలీజ్ కాగా.. ఒక్కటీ సక్సెస్ కాలేదు. ఇలాంటి టైంలో వారం వ్యవధిలో మూడు సినిమాలు విజయవంతం కావడం.. ఒకే సమయంలో అవి హౌస్ ఫుల్స్‌తో రన్ అవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత వారం వచ్చిన 'లిటిల్ హార్ట్స్' తొలి రోజు నుంచే హౌస్ ఫుల్స్‌తో రన్ అయింది. వీకెండ్లో ఎవ్వరూ ఊహించని స్థాయిలో వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రం రెండో వారంలో కూడా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ వారం 'మిరాయ్' మంచి హైప్‌తో రిలీజైంది. దాన్ని నిలబెట్టుకుంటూ బ్లాక్ బస్టర్ దిశగా అడుగులేస్తోంది. శనివారం సాయంత్రం ఈ సినిమాకు టికెట్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఆదివారం కూడా రాంపేజ్‌ను కొనసాగిస్తోంది 'మిరాయ్'. దీంతో పాటుగా రిలీజై కొంచెం డివైడ్ టాక్ తెచ్చుకుని 'కిష్కింధపురి' సైతం బాగానే ఆడుతోంది. శనివారం ఈ సినిమాకు కూడా హౌస్ ఫుల్స్ పడ్డాయి. ఆదివారం కూడా పరిస్థితి ఆశాజనకంగా ఉంది. షోలన్నీ ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో ఉన్నాయి. ఈ రెండు చిత్రాల నుంచి గట్టి పోటీ ఉన్నా కూడా 'లిటిల్ హార్ట్స్' బాగానే ప్రభావం చూపిస్తోంది. షోలు తగ్గినప్పటికీ..

ఆక్యుపెన్సీలు చాలా బాగున్నాయి. ఇలా ఒకే సమయంలో మూడు తెలుగు చిత్రాలు సక్సెస్ ఫుల్‌గా రన్ అవడం.. చివరగా గత ఏడాది దీపావళికి చూశాం. ఆ సీజన్లో రిలీజైన 'లక్కీ భాస్కర్', 'క', 'అమరన్' చాలా బాగా ఆడాయి. మూడూ హిట్టయ్యాయి. అంతకుముందు ఇలాంటి పరిస్థితి 2022లో చూశాం.

ఆ ఏడాది ఆగస్టులో 'సీతారామం', 'బింబిసార', 'కార్తికేయ-2' బ్లాక్ బస్టర్ సక్సెస్ చూశాయి. ఒకే సమయంలో హౌస్ ఫుల్స్‌తో రన్ అయ్యాయి. ఇప్పుడు మళ్లీ మిరాయ్, కిష్కింధపురి, లిటిల్ హార్ట్స్ విజయవంతంగా నడుస్తున్నాయి. ఈ ఏడాది కళ తప్పిన టాలీవుడ్ బాక్సాఫీస్‌కు ఇది గొప్ప ఉపశమనమే.

# ప్యారడైజ్ గుట్టు విప్పిన మంచు అక్క..!



: నాని నటిస్తున్న ప్యారడైజ్ సినిమా సెట్స్ మీద ఉంది. దసరా తర్వాత శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఒక రేంజ్ లో ఉన్నాయి. ఇప్పటికే జడల్ క్యారెక్టర్ ని ఇంట్రడ్యూస్ చేస్తూ వదిలిన టీజర్ అదిరిపోయింది. ప్యారడైజ్ సినిమా తో నాని మరోసారి తన మాస్ స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు. నాని ఈ సినిమాలో డిఫరెంట్ రోల్స్ లో కనిపిస్తారని తెలుస్తుంది. ఐతే ఈ సినిమాలో విలన్ గా కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారని టాక్. ఐతే ఇప్పటివరకు చిత్ర యూనిట్ ఆ విషయాన్ని రివీల్ చేయలేదు. నాని ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు.. లేటెస్ట్ గా మంచు లక్ష్మి ఒక సినిమా ఈవెంట్ లో పాల్గొన్నారు. అక్కడ ఆమె నాని ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు నటిస్తున్న విషయాన్ని రివీల్ చేశారు. అఫీషియల్ గా చెప్పారో లేదో నాకు తెలియదు కానీ ఆ సినిమా కోసం నాన్న చాలా వర్క్ అవుట్ చేస్తున్నారని అన్నారు. అంతేకాదు యాక్టింగ్ లో ఎప్పటికీ ఆయన తనని ఇన్ స్పైర్ చేస్తూనే ఉంటారని చెప్పుకొచ్చింది మంచు లక్ష్మి. మొత్తానికి ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు నటించడం పక్కా అని తేలింది. ఒకప్పుడు కలెక్షన్ కింగ్ గా తన మార్క్ సినిమాలు చేస్తూ వచ్చారు మోహన్ బాబు. సోలో సినిమాలు మానేసి తనయులిద్దరినీ హీరోలుగా చేశాడు. ఐతే అడపాదడపా స్పెషల్ రోల్స్ చేస్తూ వస్తున్నాడు మోహన్ బాబు. రీసెంట్ గా ఆయన కన్నప్పలో నటించారు. నెక్స్ట్ ది ప్యారడైజ్ లో తన విలనిజంతో అదరగొట్టబోతున్నారు. మంచు వారమ్మాయి మంచు లక్ష్మి.. మేకర్స్ మోహన్ బాబు ఫస్ట్ లుక్ తో ది ప్యారడైజ్ సినిమా బిగ్ థింగ్ ని రివీల్ చేయాలని అనుకున్నారు. కానీ ఈలోగా మంచు వారమ్మాయి మంచు లక్ష్మి ఈ విషయాన్ని లీక్ చేసింది. తప్పకుండా నాని వర్సెస్ మోహన్ బాబు ఈ ఫైట్ ఇంట్రెస్టింగ్ గా ఉంటుందని తెలుస్తుంది. ది ప్యారడైజ్ సినిమా 1980 బ్యాక్ డ్రాప్ లో హైదరాబాద్ లో జరిగిన కథతో వస్తుందట. ఈ సినిమాలో నాని సరసన నటించే హీరోయిన్ ఎవరన్నది ఇంకా తెలియలేదు. దసరా తర్వాత శ్రీకాంత్ నాని ఈసారి దానికి మించి రికార్డులు షురూ చేయాలని ఫిక్స్ అయ్యారు. నాని ప్యారడైజ్ సినిమాలో ఇంకా చాలా సర్ ప్రైజ్ లు ఉంటాయట. సినిమా టీజర్ తోనే రా అండ్ రస్టిక్ అటెంప్ట్ అని ఇంపాక్ట్ చూపించగా సినిమా వేరే లెవెల్ ఉండేలా చేస్తారని అంటున్నారు.

# పెద్ది ఫస్ట్ సింగిల్ కు భలే ప్లాన్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా పెద్ది. గేమ్ ఛేంజర్ సినిమా భారీ అంచనాలతో రిలీజై బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్ది సినిమాను బుచ్చిబాబు నెక్స్ట్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారని ఇప్పటికే చాలా మంది చెప్పుకుంటూ వచ్చారు. పెద్ది.. 50% షూటింగ్ పూర్తి ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా ఆల్రెడీ పెద్ది సినిమా 50% షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా స్టూడియోలో పెద్ది మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ తో కలిసి రామ్ చరణ్, బుచ్చిబాబు షేర్ చేసిన ఓ ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అయిన విషయం తెలిసిందే. త్వరలోనే ఫస్ట్ సింగిల్ రాబోతుందని వారు ఆ పోస్ట్ లో రాసుకురాగా ఇప్పుడా సాంగ్ కు డేట్ ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఆ రోజే! పెద్ది ఫస్ట్ సింగిల్ ను దసరా పండుగ సందర్భంగా రిలీజ్ చేయనున్నారని, కానీ ఆ సాంగ్ అనౌన్స్‌మెంట్ ను మాత్రం సెప్టెంబర్ 28న ఇవ్వనున్నారని తెలుస్తోంది. అయితే యాదృచ్ఛికంగా అదే రోజు రామ్ చరణ్ హీరోగా సినీ రంగ ప్రవేశం చేశారు. రామ్ చరణ్ మొదటి సినిమా చిరుత ఆ రోజే రిలీజైంది. చరణ్ సినీ ప్రస్థానానికి 18 ఏళ్లు పూర్తి కాబోతున్న సందర్భంగా పెద్ది ఫస్ట్ సింగిల్ అప్డేట్ ను మేకర్స్ ప్లాన్ చేశారని అంటున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది రిలీజ్ అదే నిజమైతే, మెగా ఫ్యాన్స్ కు ఈ సారి దసరాకు డబుల్ ధమాకా అందినట్టే అవుతుంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తుండగా వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. గేమ్ ఛేంజర్ లోటును కూడా పెద్ది భర్తీ చేస్తుందని ఫ్యాన్స్ ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారు.